ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
గురువారం | 12 | జూన్ | 2025
పేజీలు 8

## కొండగట్టు లో 29 వ గిరి ప్రదక్షిణ



**ప్రజా పక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట కొండగట్టు లో ప్రతి నెల పౌర్ణమిని పురస్కరించుకుని బుధ వారం కొండగట్టు గిరి ప్రదక్షిణ కార్యక్రమం ఘనంగా జరిగింది.చిలుకూరు శివాలయం అర్చకులు సురేష్ ఆత్మారాం మహారాజ్ ఆధ్వర్యంలో వేలాదిగా భక్తులు జై .శ్రీరామ్ జై బోలో హనుమాన్ కీ జై అంటూ గిరి ప్రదిక్షణలో ఉత్సహంగా పాల్గొన్నారు.29 వ గిరి ప్రదక్షిణ లో బాగంగా భక్తులు విద్యార్థులకు పెన్నులు,నోట్ బుక్స్ అంద జేశారు. ఉమ్మడి జిల్లా లోని పలు మండలాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ గిరి ప్రధిక్షణలో మాజీ ఎంపీపీ ఆదిరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి అడ్డగోలుగా మొరం రవాణా...!

- అక్రమంగా తరలిస్తున్నా చర్యలు శూన్యం
- అధికారుల అలసత్వం.. పట్టించుకునే వారే కరువు..
- రూ. లక్షలు దండుకుంటున్న అక్రమార్కులు...
- ఉన్నతాధికారులు చర్యలు తీసుకునేది ఎప్పుడు....?

**ప్రజా పక్షం / మెట్ పల్లి :** ప్రకృతి సంపదను కాపాడాల్సిన అధికార యంత్రాంమే పట్టించుకోకుండా ఎతుం టే మొ రం మాఫియాకు అడ్డూఅఉపు లేకుండా పోతోంది. ఈ మొరం రవాణనే మెట్ పల్లి డివిజన్ పరిధిలో చర్చనీయాంశంగా మారింది. మెట్ పల్లి మండలంలోని రాజేశ్వరరావు పేట పంప్ హౌస్ , సత్తెక్కపల్లి , ఇరువైపు లా వరద కాలువ నుంచి రాత్రిపూట విచ్చలవిడిగా జెసిబిలు , టిప్పర్లతో అక్రమంగా మట్టి రవాణా చేస్తున్నారు. అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి సంపదను అక్రమార్కులు దోచుకుపోతుంటే



అత్యవసర పరిస్థితుల్లో విపత్తులు ఎదురైనప్పుడు అదుకునే వారెవరంటూ స్థానికులు వాపోతున్నారు.

### * అక్రమ మొరంపై కోరుట్ల ఎమ్మెల్యే, కలెక్టర్ కు ఫిర్యాదు..

మెట్ పల్లి నిజామాబాద్ జాతీయ రహదారికి కూతవేటు దూరంలో ఆనుకొని ఉన్న కుందేళ్ళ గుట్ట నుంచి మొరం మాఫియా పెద్ద ఎత్తున కొల్లగొట్టి కోరుట్ల, వేంపేట్ రోడ్డు , పట్టణ శివార్లలో అక్రమ వెంచర్లకు రాత్రిపూట పెద్ద ఎత్తన మొరం తరలిస్తున్నారని.. గత నెల 19 న కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్. జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ కు ఫిర్యాదు చేశారు, అక్రమ మొరం రవాణా చేస్తున్న మాఫియాపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు...

### కుందేళ్ళ గుట్ట తవ్వుకున్నోడికి తవ్వకున్నంత ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం ....?

ఈ నెల 7 న శనివారం రాత్రిపూట, మెట్ పల్లి నిజామాబాద్ జాతీయ రహదారికి కూతవేటు దూరంలో ఆనుకొని ఉన్న కందేళ్ళ గుట్ట కొల్లగొట్టి మొరం రవాణా చేస్తున్నారని స్థానికలు ఇబ్రహింపట్నం పోలీస్ లకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఒక జెసిబి, మూడు ట్రాక్టర్లు, పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు విశ్వనీయ సమాచారం, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ప్రత్యక్షంగా వెళ్లి జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ కు ఫిర్యాదు చేసిన మొరం దందా... మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. దీని వెనకాల అధికార పార్టీ నాయకుల అండ దండతో కొనసాగుతుంది, జిల్లా అధికారులు కుందేళ్ళ గుట్ట ప్రకృతిని నష్టం జరగకుండా చూడాలని చట్టుపక్కల పలు గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## పిల్లల పరిపూర్ణ మానసిక వికాసానికి అంగన్‌వాడీలో చేర్పించండి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** పిల్లల పరిపూర్ణ మానసిక వికాసానికి, శారీరక ఎదుగుదల అంగన్‌వాడీలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బుధవారం నుంచి అంగన్‌వాడీ కేంద్రాలు పునఃప్రారంభమైన నేపథ్యంలో నగరంలోని కార్ఖానా గడ్డ అంగన్‌వాడీ కేంద్రంలో ప్రారంభ వేడుకలు పండుగ వాతావరణంలో నిర్వహించారు. కొత్తగా అంగన్‌వాడీలో చేరిన పిల్లల తల్లిదండ్రులను కేంద్రాలకు ఆహ్వానించారు. చిన్నారుల సందడిలో వేడుకులు ఘనంగా జరిగాయి. కలెక్టర్ మాట్లాడుతూ 3 నుంచి ఆరేండ్ల లోపు పిల్లలందరినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. ప్రైవేట్, కార్పోరేట్‌కు దీటుగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆట పాటలతో కూడిన విద్య అందిస్తారని తెలిపారు. నూతన సిలబస్‌తో సమగ్ర శిక్షణ పొందిన టీచర్లు బోధిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి రోజూ పోషకాలతో కూడిన ఆహారం అందించడంతో పాటు పిల్లల వయస్సుకు తగిన ఎత్తు, బరువుతో ఉండేలా చూస్తారన్నారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహిస్తారని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, సిడిపిఓ సబిత పాల్గొన్నారు.



## యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పారుపల్లి మానేరు వాగు నుండి ఇష్టారాజ్యంగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని అధికారులు తీరుపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. *ఉచిత ఇసుక రవాణాకు అనుమతులు ఉన్నప్పటికీ అక్రమ రవాణా* మానేరు వాగు ఇసుకను స్థానిక అవసరాలకు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్, ముత్తారం మానేరు వాగు నుండి ఉచితంగా ఇసుకను తరలించేందుకు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అనుమతులు ఉన్నాయి. అయినప్పటికీ అనుమతులు లేని ముత్తారం మండలంలోని పారుపల్లి మానేరు వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలని పలువురు కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ అండతో చిన్న కార్యకర్త స్థాయి నుండి మంత్రిగా ఎదిగాను

**- తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి జగిత్యాల జిల్లా కేంద్రానికి విచ్చేసిన అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కు మొదటిసారి రాగా మొక్కను అందజేసి గజమాలతో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఘన స్వాగతం పలికారు. అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ మాట్లాడుతూ సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం అన్నారు. జగిత్యాల నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రస్థానంలో ఉండేలా ప్రయత్నం చేస్తానని, జనాభాకి తగినట్టు చట్ట సభల్లో హక్కు ఉండాలని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అండతో చిన్న కార్యకర్త స్థాయి నుండి మంత్రిగా ఎదగడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని అన్నారు. రాహుల్ గాంధీ ఆదేశంతో రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి బీసీ కులగణన నిర్వహించారు. దేశంలో ఎక్కడాలేని విదంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నమ్మని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనే 59 వేల మంది నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగాలు కల్పించామన్నారు. జగిత్యాల నియోజకవర్గానికి రోల్లవాగు, మెడికల్ కాలేజీ ఇతర అనేక అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతుగా సహకారం ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో పాటు కోరుట్ల కాంగ్రెస్ ఇంచార్జీ జువ్వాడి నర్సింగ రావు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వివిధ కుల సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చిట్టాపూర్ శివారులో పేకాట రాయుళ్ల అరెస్ట్

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ శివారు ప్రాంతంలో పేకాట ఆడుతున్న శిబిరంపై దాడి చేసి 9 మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్ఐ కోసన రాజు బుధవారం తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు పేకాట శిబిరంపై దాడి చేయగా పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అరెస్టు చేసి వారి నుండి 5వేల పై చిలుకు రూపాయల నగదును స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేసినట్లు వివరాలు వెల్లడించారు. అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందిస్తే చెప్పిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.



## అమ్మ మాట – అంగన్వాడీ బాట...

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** అమ్మమాట అంగన్వాడి బడి బాట సందర్భంగా మండల కేంద్రంలో గల అంగన్వాడి కేంద్రాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బుధవారం రోజున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సంతోషిణి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో పిల్లలను ఒత్తిడికి గురిచేయకుండా ఆటపాటలతో కూడిన విద్యతో పాటు పిల్లల పౌష్టికాహారం, పెరుగుదల పర్యవేక్షణ చేయడం జరుగుతుందని, వీటితో పాటు ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రైవేటు స్కూల్స్‌కి ధీటుగా విద్యను అందించడం జరుగుతుందని, అంగన్వాడి కేంద్రాలలోనే పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు

– జగిత్యాల రూరల్ ఇన్స్పెక్టర్ సుధాకర్

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ సీఐగా నూతనంగా నియామకం సుధాకర్ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ కృష్ణారెడ్డి ఐజిపికి రిపోర్ట్ చేయాలని ఉత్తర్వులు రాగా బుధవారం రోజున జగిత్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ని జగిత్యాల రూరల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సీఐ సుధాకర్ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు. గుట్కా, పేకాట, ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తేలేదన్నారు. బాధ్యతలు స్వీకరించిన సీఐకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నిధులు లేక నిర్వహణ భారమవుతుంది

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** ప్రభుత్వం గ్రామపంచాయతీల నిర్వహణకు నిధులు విడుదల చేయకపోవడంతో గ్రామపంచాయతీల నిర్వహణ పంచాయతీ కార్యదర్శులకు భారంగా మారిందని మండల పంచాయతీ కార్యదర్శులు అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల జేఏసీ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ ట్రాక్టర్ల తాళాలను ఎంపీఓ జగదీష్ కు అందజేశారు. డీజిల్, శానిటేషన్, ఎలక్ట్రికల్, పనులకు సంబంధించిన బిల్లులను జీతల నుండి చెల్లించామని, కానీ ప్రభుత్వం ఇప్పటివరకు పంచాయతీ కార్యదర్శులు భరించిన బిల్లులను కూడా చెల్లించకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని, గ్రామపంచాయతీ ట్రాక్టర్లను నిర్వహణ ఇక భరించలేమంటూ ఆవేదన వెలిబుచ్చారు. అనంతరం మండల పంచాయతీ అధికారికి మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీ ట్రాక్టర్ల తాళాలను పంచాయతీ కార్యదర్శులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి, మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి, మండల పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

# రైతుముంగిట్లో శాస్త్రవేత్తలు..



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** రైతులు గ్రామరైతు వేదికలో రైతుముంగింట్లో శాస్త్రవేత్తలు అనే అంశంపై కార్యక్రమాన్ని నిర్వహించారు.బుధవారం గొల్లపల్లి రైతువేదికలో ఎల్లారెడ్డిపేట మండల వ్యవసాయధికారి రాజశేఖర్ అద్వర్యంలో నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ రైతులు పంటలకు సిఫార్సు చేసిన మోతాదులోనే యూరియాను వినియోగించుకోవాలని సూచించారు.అధిక మోతాదు వాడితో కలిగే నష్టాలపై వివరించారు.పచ్చిరొట్ట ఎరువులు,వర్మి కంపోస్టు,పేడ ఎరువులను వాడటం వలన సాగు ఖర్చు తగ్గించడమే కాకుండా చీడ,పీడల ఉధృతిని బట్టి సరైన మోతాదులో రసాయనిక మందుల వాడకం,విత్తనోత్పత్తి మెలుకువలు,విత్తనశుద్ధి ,ఎరువులను వృద్ధి చేయడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.నాణ్యమైన విత్తన ఎంపిక విధానం విషయాలపై చర్చించారు. మొక్కల పెంపకం,పర్యావరణ పరిరక్షణ కోసం మొక్క లు నాటడం ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం,బాబు జగ్జీవన్‌రాం వ్యవసాయ శాస్త్రవేత్తలతో అధికారులతో కలిసి రైతుల సమస్యలకు పరిష్కారం నివృత్తి చేసుకున్నారు.కార్యక్రమంలో మార్కెట్‌కమిటి డైరక్టర్ మర్రినారయణరెడ్డి,రాంరెడ్డి,కిషాన్‌సేల్ మర్రి శ్రీనివాస్,ఏఈఓ శ్రీశైలం,అనూష,ముకుందకుమార్, లీడ్ బ్యాంక్ కౌన్సిలర్ వెంకటరమణ,విద్యార్థులు భరత్, మణికంట,షాలిని,రైతులు ఉన్నారు.

## పభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

* జిల్లా విద్యాధికారి కె.రాము



**ప్రజాపక్షం / ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం కమలాపూర్, నక్కలపేట గ్రామాలలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా కమలాపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులతో జిల్లా విద్యాధికారి కె.రాము ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని కోరారు. కార్యక్రమం లో భాగంగా పాఠశాల ఉపాధ్యాయుడు నూనావత్ రాజేష్ తన ముగ్గురు పిల్లలు అనిరుధ్, అన్విత, అక్షర లను కమలాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే డిజిటల్ విద్యాబోధన, క్వాలిఫైడ్ టీచర్లచే నాణ్యమైన విద్య లభిస్తుందని చెప్పారు. ఉచితంగా పాఠ్య పుస్తకాలతో పాటు రెండు జతల యూనిఫామ్స్, నోట్ బుక్స్ ఇవ్వడం జరుగుతుందని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి సీతా లక్ష్మీ ,నక్కలపేట పాఠశాల హెడ్మాస్టర్ గాదె శ్రీనివాస్, కమలపూర్ పాఠశాల ఉపాధ్యాయులు మ్యాన పవన్ కుమార్, ఆసిఫ్, రాజేష్, ప్రీతి, సంపూర్ణ, వేంకటవ్వ పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ కల్పించాలి

జిల్లా కలెక్టర్లు కోరిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ)ప్రతినిధులు



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి ః** పెద్దపల్లి జిల్లాలోనీ వివిధ దినపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులో 50% రాయితీ కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్షకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ప్రతినిధులు కోరారు. బుధవారం యూనియన్ జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు నారాయణదాసు అశోక్, పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చింత కింది చంద్రమొగిలి, పెద్దపల్లి మండల శాఖ అధ్యక్షులు వీరమల్ల విద్యాసాగర్, కార్యవర్గ సభ్యులు ఎండి గౌస్ పాషా, ఎండి ఇబ్రహీంలు జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. జిల్లాలో సుమారు 600 మందికి పైగా జర్నలిస్టులు వివిధ దినపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేస్తున్నారని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి లాగా పని చేస్తున్న జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో సతమతం అవుతున్నారని, అందరిలాగే ప్రైవేటు పాఠశాలలను తమ పిల్లలను చదివించేందుకు ఫీజుల భారం మోయాల్సి వస్తున్నదని, మానవతా దృక్పథంతో ఫీజుల్లో 50 శాతం రాయితీ కల్పించే విధంగా ఆయా విద్యాసంస్థలకు జిల్లా విద్యాశాఖ ద్వారా ఇతరులు జారీ చేయించాలని కోరారు. గతంలో పలుసార్లు ప్రైవేటు విద్యాసంస్థల్లో రాయితీ కల్పించేందుకు ఉత్తర్వులు జారీ చేసిన అంశాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయమై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ తప్పకుండా తమ విజ్ఞప్తిని పరిశీలించి రాయితీ కల్పించే విధంగా చూస్తానని చెప్పారు. అలాగే జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ శారద ను కలిసే వినతిపత్రం అందజేశారు.



## మూడేళ్లలోపు చిన్నారులను అంగన్వాడీలో చేర్పించాలి

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండలం తిర్మల్లాపూర్,గోవిందుపల్లి ,గొల్లపల్లి గ్రామంలోని అంగన్ వాడి కేంద్రాలలో సూపర్వైజర్ జానకి ఆధ్వర్యంలోబుధవారం అమ్మ మాట అంగన్వాడి బాట ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూడు సంవత్సరాల నిండిన పిల్లలని అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని అంగన్వాడీ కేంద్రంలో ఆటపాటలతో ఇంగ్లీషులో విద్యాబోధన చేస్తారని అన్నారు.తల్లి బిడ్డల సంక్షేమం కోసం అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని ప్రభుత్వం సరఫరా చేస్తుంది వీటిని సద్వినియోగం చేసుకోవాలి తెలియజేయడం జరిగింది,పాల్గొన్నవారు, ఐసిడిఎస్ సూపర్వైజర్ జానకి,పంచాయతీ కార్యదర్శి విక్రమ్ మరియు హెల్త్ సిబ్బంది,వివో సభ్యులు అంగన్వాడీ టీచర్స్. లాల్ బి. లలిత. హరిత, హరిప్రియ. ఆయాలు తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక...



**ప్రజాపక్షం/వీర్నపల్లి:** మండల కేంద్రంలోని గర్జనపల్లి గ్రామంలో డా.బి.ఆర్ అంబేడ్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం రోజున ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గజ్జెల ప్రశాంత్, ఉపాధ్యక్షులుగా గజ్జెల రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా దావ పోచయ్య, కోశాధికారిగా మల్యాల జ్యోతి బా పూలే, కార్యవర్గ సభ్యులుగా నలిమేటి రాములు, లింగంపల్లి శంకర్, సంకూరి ఆనందం, గజ్జెల భూమరాజు, దోమకొండ భూమరాజు, నగరపు దేవయ్య, సలహాదారులుగా గొర్రె రంజిత్ కుమార్, నలిమేటి నాగరాజు, నగరపు శోభ, మక్కపెల్లి లత, గుంటుకు నరేందర్, జుట్టు సురేష్ లు ఎన్నికైయ్యారు. అనంతరం వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన గజ్జెల ప్రశాంత్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పని చేస్తూ, యువతలో చైతన్యాన్ని పెంపొందించే విధంగా యువజన సంఘాలు పని చేస్తాయని, ప్రతి సభ్యుడు సంఘ అభివృద్ధి కోరకు కృషి చేయాలని కోరారు.

## పెళ్లి రోజు సందర్భంగా పాఠశాలకు విరాళం.



**ప్రజాపక్షం / ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం తుమ్మెనాలకు చెందిన దంపతులు చిటన్నోజు సందీప్ సాగరిక ల పెళ్లి రోజును పురస్కరించుకుని గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు రూ.లు 10వేలు విరాళంగా అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ వివాహ వార్షికోత్సవం సందర్భంగా సందీప్ సాగరికలు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పన కోసం ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని అన్నారు. విద్యాభివృద్ధికి, పాఠశాల బలోపేతానికి గ్రామస్థులు సైతం కంకణబద్దులు కావాలని కోరారు. ఆర్థిక సహాయం అందించిన దంపతులను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కాసర్ల వెంకట రమణ, కిరణ్, పంచాయతీ కార్యదర్శి నరేష్, నాయకులు తిరుపతి, మల్లేష్, రాజన్న, చంద్రయ్య, గంగమల్లు పాల్గొన్నారు.



# జగిత్యాల రూరల్ సిఐగా సుధాకర్

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధిః** జగిత్యాల ఇన్స్ ఫెక్టార్‌గా దామేర సుధాకర్ బాధ్యతలు స్వీకరించారు. రెండు రోజుల క్రితం జగిత్యాల రూరల్, జగిత్యాలటౌన్ సీఐల బదిలీలు జరుగగా రూరల్ సీఐగా ఉన్న కృష్ణారెడ్డి స్థానంలో సుధాకర్ కు పోస్టింగ్ ఇవ్వగా బుధవారం ఛార్జీ తీసుకున్నారు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్‌ను సీఐ సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు.



# అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా ,తప్పిన ప్రమాదం

**ప్రజాపక్షం/ముత్తారం :** వ్యవసాయ భూమిని ఫ్రెంట్ బ్లేడు ట్రాక్టర్ తో చదును చేస్తుండగా అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటన ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అడవి శ్రీరాంపూర్ గ్రామ శివారులోని వ్యవసాయ భూమిని ఫ్రెంట్ బ్లేడు ట్రాక్టర్ తో భూమిని చదును చేస్తుండగా అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తాపడడంతో డ్రైవర్ గసిగంటి శ్రీనివాస్ కి స్వల్ప గాయాలైనట్లు తెలిపారు. ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడిన సంఘటనలో ప్రాణాపాయం తప్పడంతో కుటుంబీకులు ఊపిరి పీల్చుకున్నారు.



# విద్యార్థుల సంఖ్యను పెంచేందుకే బడిబాట

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** ప్రభుత్వ పాఠశాలలో విధ్యార్థుల నమోదు సంఖ్య పెంచేందుకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంఈవో రవీందర్ అన్నారు. అందులో భాగంగా కరీంనగర్ రూరల్ మండలంలో బుధవారం రెండు విద్యావాహిని చైతన్య రథాలను ఏర్పాటు చేసి ప్రచారం నిర్వహించారు. ఒక వాహనం నగునూర్ కాంప్లెక్స్, మరొకటి దుర్శేటి కాంప్లెక్స్‌లోని అన్ని గ్రామాల్లో విధ్యార్థుల ర్యాలీలతో ప్రచారం చేశారు. ఈ సంధర్భంగా ఎంఈవో రవీందర్ మాట్లాడుతూ కరీంనగర్ రూరల్ మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో విధ్యార్థుల సంఖ్య పెంచాలన్నారు. ప్రధానోపాధ్యాయులు రత్నాకర్, ఉపాధ్యాయులు, సీఆర్‌పిలు, ఎంఆర్‌సి సిబ్బంది, విధ్యార్థులున్నారు.

# ప్లాన్ జిల్లా గోవల్ సెట్టింగ్‌పై ఉపాధ్యాయులకు అవగాహన

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముత్తారం ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికి ప్లాన్ జిల్లా గోవల్ సెట్టింగ్ గురించి ఎంఈఓ వివరించడం జరిగింది. ప్రస్తుత విద్యా సంవత్సరం లో తెలుగు, ఇంగ్లీష్, గణితం లో ప్లాన్ సామర్థ్యలను సాధించడానికి అనుగుణంగా రూపొందించబడిన పీరియడ్ ప్లాన్ పుస్తకాలను ఉపాధ్యాయులు తమ తరగతి బోధనలో ఉపయోగించి మండలంలోని అన్ని పాఠశాలల అభ్యాసన వాతావరణాన్ని కృత్యాదార అభ్యసన కేంద్రంగా చేయాలని ఎంఈఓ హరి ప్రసాద్ కోరడం జరిగింది. అదే విధంగా అన్ని పాఠశాలల మధ్యాహ్నం భోజన నిర్వాహకులను ఉద్దేశించి మండల విద్యాధికారి హరి ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు.మండలంలోని అన్ని పారిశుధ్య నిర్వాహకులను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాలలని శుభ్రంగా ఉంచాలని, పిల్లలకు ఫలవంత భోధనకు పరుశుభ్రమైన వాతావరణాన్ని ఎల్లపుడు ఉండేలా చూడాలని తెలపడం జరిగింది. ఈ సమావేశంలో ముత్తారం కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ పద్మా దేవి, లక్కారం హై స్కూల్ ఇంచార్జ్ హెడ్ మాస్టర్ రాజేశ్వర్ రావు, పోతారం హై స్కూల్ హెడ్ మాస్టర్ లక్ష్మి రాజాం, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కేసరి సంతోష్, రిసోర్స్ పర్సన్స్ మల్లేశం,



సతీష్ తో పాటు పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు, ఎం ఆర్ సి సిబ్బంది, మధ్యాహ్నం భోజన నిర్వాహకులు, పారిశుధ్య నిర్వాహకులు పాల్గొన్నారు.

# భూ సమస్యలు పరిష్కరించేందుకే భూ భారతి

## తహసీల్దార్ మధుసుధన్ రెడ్డి



**ప్రజాపక్షం/ముత్తారం :** భూ సమస్యలు పరిష్కరించేందుకే భూభారతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ముత్తారం తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలంలోని పారుపల్లి, ఖమ్మంపల్లి గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ గ్రామసభలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూభూ భారతితో భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి 2025 ఆర్ఓఆర్ చట్టం రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని, గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో రైతులు తమ సమస్యలను రాతపూర్వకంగా అధికారులకు ఫిర్యాదు చేయాలని తాహసీల్దార్ రైతులను కోరారు. రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి స్వీకరించిన దరఖాస్తులు, ఫిర్యాదులను పరిష్కరించడానికి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ షఫీ మహమ్మద్, తో పాటు ఆర్ఐలు రాజా బాబు,శ్రీధర్ తోపాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు విద్యతో పాటు పోషకాహారం

## - జగిత్యాల సిడిపిఓ మమత



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీరయ్య గుడి అంగన్వాడీ కేంద్రంలో బుధవారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో జగిత్యాల సిడిపిఓ మమత పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ మమత మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులను అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని, అంగన్వాడీ కేంద్రంలో ఫ్రీ స్కూల్ కార్యక్రమాలు టైం ్ధం ప్రకారం నిర్వహించుటకు సంసిద్ధత బుక్స్, వర్క్ బుక్స్ మరియు ప్రీస్కూల్ మెటీరియల్, స్టోరీ బుక్స్ అందుబాటులో ఉంటాయని తెలిపారు. అదేవిధంగా పిల్లల యొక్క అభివృద్ధిని పరీక్షించుటకు అసెస్మెంట్ కార్డ్స్ ఇస్తారని తల్లులకు వివరించి చెప్పారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు విద్యతో పాటు పోషకాహారం కూడా అందిస్తారని అన్నారు. ప్రీస్కూల్ పిల్లలకు గర్భిణీ బాలింతలకు ఎగ్ బిర్యానీ వడ్డించడం జరిగిందని, ఇంటింటి గృహ సందర్శనల ద్వారా ప్రీస్కూల్ పిల్లల తల్లులకు అవగాహన కల్పించి పిల్లలను ప్రీ స్కూల్లో నమోదు చేయించారు. ప్రీ స్కూల్ పిల్లల తల్లులు సెల్ఫీలు తీసుకున్నారు. ప్రీ స్కూల్ పిల్లలు, తల్లులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ స్వరూపారాణి, అంగన్వాడి టీచర్లు మాధవి, మమత, సుజాత ప్రీస్కూల్ పిల్లలు, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

# శిశువులకు పూర్తి స్థాయిలో రోటా సిల్ వ్యాక్సిన్ అందించాలి

## - జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** శిశువులకు పూర్తి స్థాయిలో రోటా సిల్ వ్యాక్సిన్ అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి అన్నారు.బుధవారం పెద్దపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నందు 2 డోసులు కలిగిన రోటాసిల్ వ్యాక్సిన్ వాయిల్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జి. అన్న ప్రసన్న కుమారి ప్రారంబించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ రోటాసిల్ వ్యాక్సిన్ ను 6 వారాల వయస్సు గల శిశువుకు ఓ.పి.వి. , పెంటా వాలెంట్ యొక్క మొదటి డోసు తో పాటు ఇవ్వాలని అన్నారు. రెండవ డోసు 10 వారాలకు, మూడవ డోసు 14 వారాల వయస్సు గల పిల్లలకు నోటి ద్వారా 2 యం.ఎల్ డోసు ను ఇవ్వాలని అన్నారు. ఈ రోటా సిల్ వ్యాక్సిన్ మూడు డోసులు ఇవ్వాలని, బూస్టర్ డోసు అవసరం లేదని అన్నారు. రోటా వైరస్ సోకిన యెడల చిన్న పిల్లలలో తీవ్ర నీళ్ళ విరోచనాలతో పాటు జ్వరం, వాంతులు,.కొన్ని సార్లు కడుపు నొప్పి కూడా ఉంటుంది.ఈ నీళ్ళ విరోచనాలు



అదికంగా కావడం వలన ఆసుపత్రిలో చేర్చవలసిన అవసరం కావచ్చు లేదా మరణం సంభవించవచ్చని,కావున ఈ వ్యాధి నిరోధక టీకాను తప్పకుండా పిల్లలకు వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమములో డా. బి. కిరణ్ కుమార్, ప్రోగ్రామ్ అధికారి (సి.హెచ్ అండ్ ఐ), డా. స్వాతి భాను, వైద్యాధికారి, అఖిల, వి.సి.సి.ఎమ్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబుకి అభినందనలు



**ప్రజాపక్షం/ముత్తారం :** నూతనంగా తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు దుద్దుల్ల శ్రీను బాబు ని పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ గీతా రాణి దంపతులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

# జన్మదిన వేడుకల్లో టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ జన్మదిన వేడుకలు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి యంగ్ డైనమిక్ లీడర్ దుద్దిల్ల శీను బాబు చేతుల మీదుగా ఘనంగా జరిగాయి.ఈసందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్ తినిపించి మండల పార్టీ అధ్యక్షులకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# పదిసంవత్సరాల కల..ఇందిరమ్మ ఇళ్ళు

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు త్వరగా ఇళ్లు నిర్మించుకోవాలని కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణ పనులను పరిశీలించారు.ప్రభుత్వం పరంగా ఇసుకకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని ప్రజానాయకులు తెలిపారు.కాంగ్రెస్ నాయకుల పూర్తి సహకారం ఉంటుందని ఎల్లారెడ్డి పేట ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు.వర్షాకాలం సమీపిస్తుందని త్వరితగతిన పనులు పూర్తి చేసుకుంటే బాగుంటుందని లబ్దిదారుల ఇళ్ళ నిర్మాణాలను పరిశీలిన చేశారు.కార్యక్రమమంలో ఏఎంసీ సబేర బేగం,గౌస్,కాంగ్రెస్ మండలధ్యక్షులులక్ష్మారెడ్డి,నర్సయ్య, రవీందర్,దేవేందర్,తేజ,శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు వెంట ఉన్నారు.

# క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు ఎంపిక పోటీలు నిర్వహణ

## - జిల్లా క్రీడా శాఖ అధికారి అక్కపాక సురేష్

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** తెలంగాణలో ఉన్న హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ మూడు క్రీడా పాఠశాలల్లో 202526 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి అక్కపాక సురేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.4వ తరగతి చదివే బా ల, బాలికలకు ఎంపిక పోటీలు నిర్వహిస్తామని, పాల్గొనే విద్యార్థులు సెప్టెంబర్ 1 2016 నుంచి ఆగస్టు 31 2017 మధ్య జన్మించి ఉండాలని, మండల స్థాయి క్రీడా పోటీలు జూన్ 16 నుంచి 19 తేదీల మధ్య, జిల్లా స్థాయి క్రీడా పోటీలు జూన్ 23 నుంచి 25 మధ్య నిర్వహిస్తామని అన్నారు.జిల్లా స్థాయిలో ఎంపిక అయినటువంటి విద్యార్థినీ, విద్యార్థులకు రాష్ట్రస్థాయి క్రీడా పో టీలు జులై 1 నుంచి జూలై 5 వరకు హకీంపేటలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్రీడా పాఠశాలలో ప్రవేశాల కొరకు క్రీడా పోటీలలో పాల్గొనే విద్యార్థులు ఆధార్ కార్డు జిరాక్స్, బోనఫైడ్ (4వ తరగతి), మూడవ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్, పుట్టిన తేదీ, కులం ధ్రువీకరణ పత్రాలతో ఆన్ లైన్ tgss.telangana.go v.in నందు తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నేడు జరిగే రెవెన్యుసదస్సు సద్వినియోగం చేసుకోండి

- పెద్దపల్లి తాసీల్దార్ రాజయ్య

**ప్రజా పక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రంగంపల్లి రెవెన్యూ గ్రామంలో ఉదయం 9.30 నుండి సాయత్రం 4.00 వరకు బస్తీ దావఖాన(పాత గ్రామ పంచాయతీ కార్యాలయం) వద్ద భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించబదు తు ందని పెద్దపెల్లి తహసిల్దార్ రాజయ్య తెలిపారు.రంగంపల్లి రెవిన్యూ గ్రామములో ఏమైనా భూసమస్యలు ఉన్న రైతు లు, ప్రజలు పూర్తి ఆధారాలతో ఈ సదస్సు లో దరఖాస్తులు సమర్పించుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మల్యాల గ్రామంలో రెవెన్యూ సదస్సులు

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండలంలోని మల్యాల గ్రామంలో బుధవారం



నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మొత్తం 181 ధరఖాస్తులు వివిధ భూ సమస్యలపై వచ్చాయని తహసీల్దార్ రాణి తెలిపారు. ఈ కార్యక్రమంంలో ఆర్ఐ నాగరాజు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేసిన సిపి గౌష్ ఆలం

**ప్రజాపక్షం/రామడుగు:** మండల కేంద్రంలోని



పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను క్షుణ్ణంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా కమిషనర్‌కు స్టేషన్ ఎస్సై కె.రాజు పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం సాయుధ దళ పోలీసుల గార్డు అందించిన గౌరవ వందనం స్వీకరించి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పలు కేసుల్లో పట్టుబడి స్వాధీనంలో ఉన్న వాహనాల వివరాలు సిబ్బంది విధులు గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీసులు టెక్నాలజీ వినియోగంలో భాగంగా వినియోగించే సిసిటిఎస్ఎస్ 2.0, పిటిషన్ మేనేజ్ మెంట్, సీఈఐఆర్, సైబర్‌క్రైమ్‌లో ఆర్థిక ఆర్థికేతర నేరాల గురించి, సీడిఆర్ వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌లపై పూర్తిస్థాయిలో పట్టు సాధించి వాటిని రోజు వారీ విధుల్లో విరివిగా వినియోగించాలన్నారు. రౌడీషీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలన్నారు. రూరల్ ఏసిపి శుభం ప్రకాష్, చొప్పదండి సిఐ ప్రదీప్ కుమార్, రామడుగు ఎస్సై రాజు తదితరులున్నారు.

# ఎరువుల మోతాదును వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకే వాడాలి

- జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా రైతులకు పంటలకు సంబంధించిన పలు సూచనలను జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ ఓ ప్రకటనలో సూచించారు. ఈ మధ్యకాలంలో మన వరి పొలాలలో 20:20:0:13 రసాయనిక ఎరువును పదే పదే ఉపయోగించటం వలన సల్ఫైడ్ ఇంజరీ లాంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ ఇంజరీ వల్ల వేర్లు నల్లబడటం, మొక్క పెరుగుదల ఆగిపోవడం, దిగుబడి తగ్గడం వంటి ప్రభావాలు కనబడుతున్నాయి. ఇలాంటి పరిస్థితులకి పరిష్కారంగా, (సింగిల్ సూపర్ ఫాస్ఫేట్) వాడకాన్ని అడుగు మందుగా అలవాటు చేసుకోవాలని వ్యవసాయ అధికారి అన్నారు. సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ లో ఫాస్ఫరస్ (పిఐ) మరియు గంధకం (సల్ఫర్) లభ్యమవుతాయి. ఇవి మొక్కల పోషణకు ఉపయోగపడతాయి, కానీ సల్ఫైడ్ ఆక్రమణను కలి



గించవు అని తెలిపారు. అసిడిక్ నేలలకూ అనుకూలం – సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ నేలలో ఆమ్లత తగ్గించడంలో సహాయపడుతుందని, లాంగ్ టెర్మ్ సొల్యూషన్ – నేల ఆరోగ్యానికి, పంట సామర్థ్యానికి దీర్ఘకాల ఫలితాలు ఇస్తుందని అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం – సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ ధర 20:20:0:13 కన్నా తక్కువగా ఉంటుంది. అలాగే మొక్కలకు కావాల్సిన గంధకం సైతం అందుతుందని అన్నారు. పాటించవలసిన సూచనలు ఎప్పటికప్పుడు మట్టికి టెస్టింగ్ చేయించాలి. మీరు వాడే ఎరువుల మోతాదు మరియు సమయాన్ని వ్యవసాయ శాఖ లేదా వ్యవసాయ విశ్వవిద్యాలయాల సూచనల మేరకు ఆచరణలో పెట్టాలని జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ తెలిపారు.

# ప్రజలు రేషన్ బియ్యం పంపిణీలో ఆందోళన చెందవద్దు

జగిత్యాల జిల్లా పౌర సరఫరా అధికారి జితేందర్ రెడ్డి

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లాలోని రేషన్ కార్డు లబ్ధిదారులు రేషన్ బియ్యం పంపిణీ ప్రక్రియ ఈ నెల 30 వ తేదీ వరకు కొనసాగుతుందని లబ్ధిదారులు ఆందోళన చెందవద్దు జగిత్యాల జిల్లా పౌర సరఫరా అధికారి జితేందర్ రెడ్డి తెలిపారు. జగిత్యాల జిల్లాలో ఇప్పటివరకు 3,18,731 రేషన్ కార్డులు కలిగి ఉన్నాయి. ఇందులో 11 వ తేదీ వరకు 1,46,673 రేషన్ కార్డుదారులు లబ్దిపొందగా జిల్లాలో ఇప్పటి వరకు 46% సన్న బియ్యం పంపిణీ పూర్తి అయిందని, కావున రేషన్ కార్డుదారులు సన్న బియ్యం పంపిణీ విషయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దని ప్రతి కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ చేయబడును అని జగిత్యాల జిల్లా పౌర సరఫరా అధికారి జితేందర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

# మంత్రి అడ్లూరిని కలిసిన కలెక్టర్ సత్యప్రసాద్



**ప్రజాపక్షం /ధర్మపురి :** తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ధర్మపురి కి చేరుకున్న అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ను బుధవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు.ధర్మపురి క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసిన కలెక్టర్ పూలమొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ధర్మపురి ఎమ్మెల్యే అయిన లక్ష్మ ణ్ కుమార్ మంత్రిగా పదవీ ప్రమాణం చేయడం ఆనందంగా ఉందని,మంత్రి అడ్లూరి నేతృత్వంలో జిల్లా ప్రగతిపథంలో పయనిస్తుందని కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా పలు అభివృద్ధి అంశాలు, సంక్షేమ కార్యక్రమాలపై ఇరువురూ చర్చించారు.

**జిల్లా విద్యాశాఖ అధికారి**

మంత్రి పదవి చేపట్టిన అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ను జిల్లా విద్యాశాఖ అధికారి రాము బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు ఎస్.దినేష్, ఉపాధ్యాయ సంఘ నేతలు గాదె శ్రీనివాస్, బండి మహేష్, సుగుణాకర్ పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలను చేర్పించాలి

**ప్రజాపక్షం/చిగురుమామిడి:** రెండున్నర సంవత్సరాల పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీలత అన్నారు. అమ్మ మాట అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని సుందరగిరి గ్రామంలో మూడవ సెంటర్‌లో గర్భిణీ బాలింతలు అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే పిల్లల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా శ్రీలత మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్‌లో పిల్లలకు ప్రీ స్కూల, మెటీరియల్, పుస్తకాలు, బొమ్మలు, డ్రాయింగ్ బుక్స్, పిల్లలు ఆడుకునే బొమ్మలు ఉన్నాయని తెలిపారు. పిల్లలకు నిర్వహించే కార్యక్రమాల విధానాలపై అవగాహన కల్పించారు. పిల్లల మేధో వికాసం, చిన్న పెద్ద కండరాల అభివృద్ధి కలిగించే ఆటపాటల కథల గురించి తల్లులకు వివరించారు. రెండున్నర సం వత్సరాల పిల్లలను అంగన్‌వాడీ కేంద్రంలో నమోదు చేయించాలని తల్లులకు సూచించారు. అంగన్‌వాడీ సెంటర్‌లో ఎగ్ బిర్యానీ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీలత ప్రారంభించారు. కార్యక్రమంలో కక్కర్ల శోభ, పెసరి రాజమణి, ఎలగందుల రాజమణి, కిషోర్, పిల్లల తల్లి దండ్రులు, ఆశాలు పాల్గొన్నారు.



# గ్రామాభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** మల్లాపూర్ మండలంలోని ముత్యం పేట గ్రామాభివృద్ధి కమిటీ కార్యవర్గ సమావేశాన్ని బుధవారం ఏర్పాటు చేసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడుగా దామ రాజేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా ఉప అధ్యక్షుడిగా భూష చిన్న రాజం, కోశాధికారిగా సురకంటి రవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తమపై నమ్మకం తో ఏకగ్రీవంగా ఇవ్వకుండా ఎన్నుకున్న సభ్యులకు గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కి తోడ్పాటు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# రజక సంఘం ఆధ్వర్యంలో ఇంటింటా బోనాలు



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** మండల కేంద్రంలోని బండమడుగు ప్రాంతంలో రజక కుల ఆరాధ్య దైవమైన మడవేశ్వరయ్య ఆలయాన్ని రూ.20 లక్షలతో నూతన దేవాలయాన్ని నిర్మించారు. ఈ సంధర్భంగా బుధవారం గ్రామంలోని రజక సంఘం ఆద్వర్యంలో ఇంటింటా బోనాలు నిర్వహించారు. సంఘ నాయకులు మాట్లాడుతూ కొన్ని దశాబ్దాల కల నెరవేరిందని హర్షం వ్యక్తం చేశారు. గ్రామ పుర ప్రముఖులు దాతలుగా సహకరించి ఆలయ నిర్మాణానికి కృషి చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం వారికి శాలువాలతో సన్మానించారు. రజక సంఘం మండల అధ్యక్షుడు రావుల ఎల్లయ్య, గ్రామ అధ్యక్షుడు రావుల చిన్న ఎల్లయ్య, కోశాధికారి రావుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పర్శరాములు, వెంకటేస్, కుమార స్వామి, మొండయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కందాల కొమురెల్లి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ద కుమార్‌లు ఆలయ నిర్మాణానికి సహకరించిన వారందరికీ శాలువాలతో సత్కరించారు.

# విద్యార్థులకు సమతుల్యమైన ఆహారాన్ని అందించాలి

మండల విద్యాధికారి వి.పావని



**ప్రజాపక్షం/చిగురుమామిడి:** ప్రభుత్వ పాఠశాలలో చదివే విధ్యార్థులకు సమతుల్యమైన ఆహారాన్ని అందించాలని మండల విద్యాధికారి వి.పావని అన్నారు. బుధవారం చిగురుమామిడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులకు, మద్యాహ్న భోజన కార్మికులకు, కస్తూరిభా గాంధీ పాఠశాలలో శానిటేషన్ వర్కర్లకు ఒక రోజు శిక్ష కార్యక్రమాన్ని మండల విధ్యాధికారి పావని ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్యాహ్న భోజనాన్ని ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షణ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులకు తగు సూచనలు ఇవ్వాలన్నారు. విధ్యార్థులలో శారీరక, మానసిక వికాసానికి సమతుల ఆహారం అత్యవసరమని, దీంతో పాటు విద్యార్థులలో ఏకాగ్రత పెంపొందించడానికి పరిశుభ్రమైన పోషకాహారం తోడ్పడుతుందని పేర్కొన్నారు. అదే విధంగా పాఠశాల పరిశుభ్రతతతో సానిటేషన్ వర్కర్లు చేయాల్సిన పనులను వివరించారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు రబియా బస్రి, జిల్లా రిసోర్స్ పర్సన్ లక్ష్మ ణ్‌రావు, మండల రిసోర్స్ పర్సన్ చంద్ర శేఖర్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## సింగరేణి అధికారులకు పదోన్నతులు



ప్రజాపక్షం/ మందమర్రి: మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయానికి బదిలీపై వచ్చిన ఐఇడి శాఖ అదికారి రాజ్‌కుమార్‌కు మందమర్రిలో ఎస్ఓగా చేస్తున్న అధికారి రవీందర్ బదిలీపై భూపాలపల్లి ఏరియాకి వెళ్తున్న సందర్భంగా మందమర్రి ఎఐటియూసి బ్రాంచ్ నాయకులు ఇరువురిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ భీమనాథుని సుదర్శన్, జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్, స్ట్రక్చర్ కమిటి సభ్యులు సివి రమణ, సిఇఆర్ క్లబ్ సెక్రటరీ బానయ్య, జిఎం ఆఫీస్ కమిటి సభ్యులు అనంతలక్ష్మి, జ్యోతి, జలధి, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ఎస్‌పి




ప్రజాపక్షం/ ఆసిఫాబాద్: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో నూతనంగా ఎస్‌పిగా బాధ్యతలు చేపట్టిన కాంతిలాల్ సుభాష్ పాటిల్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రేను మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా ఎస్‌పి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో నెలకొన్న సమస్యలను, అభివృద్ధిపై చర్చించారు. జిల్లాలో శాంతి భద్రతలను పకడ్బందీగా చేపట్టాలని ఎస్‌పిని కోరారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ఎంపిడిఓ



ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ : కాగజ్‌నగర్ మండలంలోని మాలిని గ్రామ పంచాయతీని బుధవారం కాగజ్‌నగర్ ఎంపిడిఓ కోట ప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా మాలిని, చిన్నమాలిని గ్రామాల్లో లబ్దిదారులు చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించారు. లబ్దిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను త్వరగా పూర్తి చేయాలని, నిర్మాణం జరుగుతున్న క్రమంలో డబ్బులు అందుతాయని సూచించారు. అనంతరం గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. అదే విధంగా గ్రామ పంచాయతీ పరిధిలోని నర్సరీ పరిశీలించి మొక్కల పెంపకం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కార్యదర్శికి తగు సూచనలు చేశారు. ఎంపిడిఓ వెంట హౌసింగ్ ఎఇ మహేష్, ఎపిఓ చంద్రశేఖర్, కార్యదర్శి బాబురావు ఉన్నారు.

## పెంచిన బస్‌ఛార్జీలు, బస్‌పాస్‌ల ధరలు తగ్గించాలి




ప్రజాపక్షం/ బెల్లంపల్లి : తెలంగాణ రాష్ట్రంలో పెంచిన బస్ ఛార్జీలు, బస్ పాసుల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ మార్క్సిస్ట్ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (యూనిటెడ్) (ఎంసిపిఐయు) ఆధ్వర్యంలో బెల్లంపల్లి ఆర్‌డిఓ కార్యాలయంలో స్టాటిస్టికల్ ఆఫీసర్ గురువయ్య, సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంసిపిఐయు పార్టీ, ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ డెమొక్రటిక్ స్టూడెంట్స్ (ఎఐఎఫ్‌డిఎస్) నాయకులు సబ్బని రాజేంద్రప్రసాద్, పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ కల్ల బొల్లి మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేయడమే ఎజెండాగా పెట్టుకుందని విమర్శించారు. ఇప్పటికే ఆర్థిక భారంతో సతమతమవుతున్న సామాన్య ప్రజలు, విద్యార్థులపై ఛార్జీల భారాన్ని మోపడం సిగ్గుచేటని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అరకొర జీతాలతో క ఉటుంబాన్ని పోషించుకుంటున్న సామాన్య ప్రజలపై ఈ బస్ ఛార్జీల భారం మోపడం తగదని అన్నారు. బస్సులలో రద్దీని తగ్గించి, ప్రయాణికుల సౌకర్యార్థం బస్సుల సంఖ్యను పెంచాల్సిన ప్రభుత్వం బస్ ఛార్జీల పెంపుతో రద్దీని తగ్గించడం ప్రభుత్వ అనాలోచిత విధానానికి నిదర్శనమని నాయకులు పేర్కొన్నారు. నిజంగా ప్రభుత్వానికి విద్యార్థుల పట్ల చిత్త శుద్ధి ఉంటే ఉచిత బస్ పాస్ సౌకర్యాన్ని కల్పించి వారి ఉన్నత విద్యకు సహకరించాలని నాయకులు డిమాండ్ చేశారు. వెంటనే పెంచిన బస్ ఛార్జీలను తగ్గించకపోతే ఎంసిపిఐయు పార్టీ, ఎఐఎఫ్ డిఎస్ పార్టీల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బస్ భవన్‌ను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, సబ్బని రాజశేఖర్, తోగని రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగార్థులను ఉద్యోగ సృష్టికర్తలుగా మార్చడమే లక్ష్యం

సిర్పూర్ పేపర్ మిల్లు జిఎం ఎం ఎస్ గిరి




ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ : ఉద్యోగార్థులను ఉద్యోగ సృష్టికర్తలుగా మార్చడమే లక్ష్యంగా సిర్పూర్ పేపర్ మిల్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో భారతీయ యువశక్తి ట్రస్ట్ సామాజిక అండ్ హరిత వ్యవస్థాపకత అభివృద్ధి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని సిర్పూర్ పేపర్ మిల్లు జిఎం ఎంఎస్ గిరి అన్నారు. ఎస్‌పిఎంహెచ్‌ఆర్‌డి భవనంలో భారతీయ యువ శక్తి ట్రస్టు ఆధర్యంలో నెట్‌వర్కింగ్ అవెర్‌నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. మిల్లు జనరల్ మేనేజర్ ఎంఎస్ గిరి మాట్లాడుతూ సమాజిక బాధ్యతలో భాగంగా ఔత్సాహికులకు వ్యాపార నిర్వహణకు కావల్సిన నిపుణత, బ్యాంకు రుణాలు అందజేయడం, కావల్సిన ధ్రువపత్రాల తయారీ వంటి విషయాలపై ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. భారతీయ యువ శక్తి ట్రస్ట్ లాభాపేక్ష లేని సంస్థ అని, ప్రధానంగా యువతకు వ్యాపార ఆలోచనలను ఆచరణీయ సంస్థలుగా మార్చడానికి సహాయం చేస్తుందన్నారు. ఈ సంస్థ ప్రధానంగా గ్రామీణ యువతను లక్ష్యంగా చేసుకుని వారిలో పారిశ్రామికవేత్తల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. యువతకు మార్గదర్శకత్వం , శిక్షణ ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి వ్యాపారాలను ప్రారంభించడానికి, అభివృద్ధి చేయడానికి సహాయపడుతుందన్నారు. యువత వ్యాపార నిర్వహణ, మార్కెటింగ్, ఆర్థిక నిర్వహణ వంటి నైపుణ్యాలలో శిక్షణ ఇస్తుందన్నారు. యువతకు వారి వ్యాపారాలను ప్రారంభించడానికి, అభివృద్ధి చేయడానికి చిన్న మొత్తంలో ఆర్థిక సహాయం అందింస్తుందని పేర్కొన్నారు. ఆసక్తిగల యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం ఎంటర్ప్రెనియర్, మెటర్‌లకి సర్టిఫికెట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కెఇ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, అధ్యాపకులు లక్ష్మి నారాయణ, బివైఎస్‌టి క్లస్టర్ మేనేజర్ ప్రవీర్, అశోక్, కూనల్, ఐకెపి డిఎంఓ మోతిరాం, గ్రూప్ మహిళలు, బెనిఫిషరీస్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందడం అభినందనీయం



ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ : సామాజిక రంగంలో గౌరవ డాక్టరేట్ పొందడం అభినందనీయమని సొసైటి జిల్లా ప్రధాన కార్యదర్శి వంగరి ప్రవీణ్ అన్నారు. బుధవారం కాగజ్‌నగర్ మండలంలోని భట్టుపల్లి గ్రామానికి చెందిన సమాచార హక్కు, రక్షణ చట్టం 2005 రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండగుర్ల కమలాకర్‌ను సమాచార హక్కు చట్టం జిల్లా కమిటి ఆధ్వర్యంలో సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ సమాజానికి చేవ చేయడం ద్వారా గుర్తింపు దానంతట అదే వస్తుందనడానికి కమలాకర్ నిదర్శనమన్నారు. నిరంతరం గ్రామస్థాయి వరకు కమలాకర్ సమాచార హక్కు చట్టంపై, మానవ హక్కులపై, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై, చట్టాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. నేటి యువతకు , విద్యార్థులకు సేవా కార్యక్రమాలు ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం 2005 సిర్పూర్ నియోజకవర్గ అధ్యక్షులు మాదాస్ నాగేష్, కాగజ్‌నగర్ మండల ఉపాధ్యక్షులు పోలాజి సంతోష్ కుమార్, జాయింట్ సెక్రటరి దుర్గం సంతోష్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దుర్గం సంతోష్, యువకులు కస్తూరి అఖిలేష్, మద్దెల సురేష్, సల్పాల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత బస్‌పాస్‌లు ఇవ్వాలి

ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్



ప్రజాపక్షం/ మంచిర్యాల: తెలంగాణలో పెంచిన బస్ పాస్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని, అలాగే మహిళలకు అమలు చేస్తున్నట్లుగానే విద్యార్థులకు కూడా ఉచిత బస్ సౌకర్యం కల్పించాలని నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ (ఎన్ఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ విద్యార్థులకు శాపంగా మారిందని, ఒకవైపు మహిళలకు ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పిస్తూ, మరోవైపు పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉపయోగకరమైన బస్ పాస్ ఛార్జీలను 20 శాతం పెంచడం విద్యార్థుల నడ్డి విరవడమే అని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే పెంచిన ఛార్జీలను తగ్గించి విద్యార్థులకు మేలు చేయాలని ఆయన కోరారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాబోతున్నందున ముఖ్యమంత్రి తన ఢిల్లీ పర్యటనలు తగ్గించి, ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీల అమలు కోసం, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంలో స్కావెంజర్ల పాత్ర కీలకం



ప్రజాపక్షం/కాగజ్‌నగర్: పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంలో స్కావెంజర్ల పాత్ర కీలకమని మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ అన్నారు. కాగజ్‌నగర్ పట్టణంలోని విద్యా వనరుల కేంద్రంలో వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న స్కావెంజర్లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ పాఠశాలల్లో తరగతి గదులు, టాయిలెట్స్‌ను శుభ్రంగా ఉంచుతూ, చెట్లకు ప్రతీరోజు నీరు అందిస్తూ పాఠశాలలో పచ్చదనము పరిశుభ్రత పెంపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌లు రాజమణి, కమల, కాంత, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు బాధితులకు అందజేత: సిఐ



ప్రజాపక్షం/ బెల్లంపల్లి : పట్టణంలోని వివిధ ప్రాంతాలకు చెందిన తమ పలువురు పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను తిరిగి పొందారు. సిఇఐఆర్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో బాధితులు చేసిన ఫిర్యాదులకు బెల్లంపల్లి పోలీసులు త్వరితగతిన స్పందించారు. వన్ టౌన్ సిఐ దేవయ్య, సిఇఐఆర్ ఆపరేటర్ ఇవి.రామకృష్ణ, సిబ్బంది అప్రమత్తమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను గుర్తించారు. బుధవారం బెల్లంపల్లి ఎసిపి సమక్షంలో ఫోన్లను బాధితులకు తిరిగి అందజేశారు. ఈ సందర్భంగా ఎసిపి రవికుమార్ మాట్లాడుతూ సెల్‌ఫోన్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడినా వెంటనే సిఇఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆ వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్‌లో నమోదు అవుతాయని తెలిపారు. సెల్‌ఫోన్ కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా బిల్లులు, ఐఎంఇఐ నంబర్‌లను భద్రపరచుకోవాలని వినియోగదారులకు సూచించారు. నేటి సమాజంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో సెల్‌ఫోన్ల పట్ల జాగ్రత్తలు పాటించడం తప్పనిసరని అన్నారు. సెల్‌ఫోన్ పోయిందని తెలియజేసిన వెంటనే స్పందించి, వాటిని ట్రాక్‌చేసి తిరిగి అప్పగించిన బెల్లంపల్లి ఎసిపికి, వన్‌టౌన్ సిఐకి, పోలీస్ సిబ్బందికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

## నీటికొరత తీర్చడానికి 350 హెచ్‌పి మోటార్ సబ్‌మెర్సిబుల్ పంపును ప్రారంభం: జిఎం దేవేందర్



ప్రజాపక్షం/ మందమర్రి: మందమర్రి పట్టణానికి కెకె5 గని నుంచి కొంతమేర త్రాగునీరు సరఫరా అవుతున్నది. ఈ నీరు సరఫరా కొంతకాలంలో నిలుపుదల చేయబోతున్నందున కెకె1 గని నీటిని బోర్‌వెల్ ద్వారా తీసుకువచ్చి ఫిల్టర్ బెడ్‌లో శుభ్రం చేసి కాలనీలకు సరఫరా మెరుగుపరిచే ఉద్దేశంతో 350 హెచ్‌పి సబ్మెర్సిబుల్ పంపును ఏరియా జిఎం జి. దేవేందర్ చెతులాపూర్ గ్రామంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ ఎజిఎం (ఈ అండ్ఎం) వెంకటరమణ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, సివిల్ ఎస్ఇ రాము, సివిల్ ఎస్ఈ జయప్రకాష్, కెకెఓసి ఇంజనీర్ నాగసంతోష్, సివిల్ సూపర్వైజర్ రాకేష్, అధికారులు ఫోన్ మెన్లు పాల్గొన్నారు.

## నూతన మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/కుంటాలః** రాష్ట్రమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన గడ్డం వివేక్‌వెంకటస్వామిని బుధవారం కుంటాల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ జడ్పీచెర్మెన్ జుట్టుఅశోక్ ఆధ్వర్యంలో మంత్రిగా ప్రమాణ స్వీకారంచేసిన వివేక్‌ను కలిసి శాలువ, పూలమాలతో సన్మానించారు. ఉమ్మడిజిల్లా నుండి కేబినెట్‌లో గడ్డం వివేక్‌కు చోటుదక్కడంపై హర్షంవ్యక్తం చేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు జుట్టు అశోక్, దేవిదాస్, జుట్టు లక్ష్మణ్, రవి, తదితరులు ఉన్నారు.

మాటేగాం, దేగాం గ్రామల్లో

## మొక్కలు నాటిన బిజెపి నాయకులు



**ప్రజాపక్షం/బైంసాః** ప్రధాని మోదీ 11 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బైంసా మండలంలోని దేగాం, మాటేగాం, గ్రామాల్లో బుధవారం బిజెపి మండల నాయకులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. బిజెపి మండల అధ్యక్షురాలు సిరం సుష్మరెడ్డి, మాజీ ఎంపీపీ అబ్దుల్‌రజాక్ మాట్లాడుతూ 11సంవత్సరాల నరేంద్ర మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీ పాలనను ఇంటింటా వెళ్లి ప్రజలకు వివరిస్తామన్నారు. బిజెపి అధిష్టానం, ఎమ్మెల్యే పవార్ రామారావుపటేల్ ఆదేశానుసారం కార్యక్రమాలను చేపడుతున్నమన్నారు. సీనియర్ నాయకులు అశోక్ బండారి, బిజెపి మండల ప్రధానకార్యదర్శులు పట్ల సాయినాథ్, ఆకాష్, ప్రోగ్రాం కన్వీనర్ చంద్రకాంత్‌పటేల్, కోకన్వీనర్ నాగన్న, కిసాన్ మోర్చా అధ్యక్షులు రాజేశ్వర్ పటేల్, నాయకులు గంగా ప్రసాద్, పోల్కం సాయినాథ్, రామక్రిష్ట, లింగన్న పోతయ్య గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

**ప్రజాపక్షం/లక్ష్మణచందాః** పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎంఇఒ అశోక్ వద్యాల్ జిడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జరిగిన ఒకరోజు శిక్షణలో పాల్గొని మాట్లాడారు.వంట పాత్రల సామాగ్రిని పరిశుభ్రంగా ఉంచాలని పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని,పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ మూత్రశాలలు మరుగుదొడ్లు నిత్యం శుభ్రంచేయాలని ఎంఈఓ అశోక్ వర్మ మధ్యాహ్న భోజన కార్మికులకు, స్కావెంజర్లకు సూచనలు ఇవ్వడం జరిగింది. రిసార్ట్స్ పర్సన్ లుగా కిషన్, శంకర్, కిష్టయ్య, మండలంలోని వివిధ పాఠశాలల ప్రాధానోపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆష్ట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

ఎలాంటి జాప్యం లేకుండా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరగాలి : ఎంపీడిఓ శివకుమార్

**ప్రజాపక్షం/ముధోల్:** ముధోల్ మండలంలోని ఆష్ట గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు ఎంపీడీఓ శివకుమార్ ముగ్గువేసి శంఖుస్థాపన చేశారు.మిగతా ఇండ్లకు కూడా మరో మూడురోజులలో ప్రారంభిస్తామని, నిరుపేదలకోసం ప్రభుత్వం చేపట్టిన మహోన్నతకార్యంలో ఇందిరమ్మ ఇళ్లనిర్మాణం ఒకటని ఇందులో ఎలాంటి అవకతవరకలకు పాల్పడేది లేదని ఒక వేళ అలా జరిగినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆష్ట గ్రామంలో మొత్తం నలభైమూడు ఇండ్లు మంజూరు కాగా ఐదు ఇండ్లకు శంఖు స్థాపన చేసారు.ఈ



కార్యక్రమంలో హౌజింగ్ ఏఈ శ్రీకాంత్, గ్రామ సెక్రటరీ గంగాధర్‌తో పాటుగా ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు రావుల శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ సుర్గుల సునీత పోశెట్టి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### గడ్డం వివేక్ వెంకటస్వామి మర్యాదపూర్వకంగా కలిసి

## శాలువతో సత్కరించిన నారాయణరావు పటేల్

**ప్రజాపక్షం/బైంసాః** కొత్తగా మంత్రి పదవి స్వీకరించిన గడ్డం వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీశాసనసభ్యులు బోస్లే నారాయణరావు పటేల్ నియోజకవర్గంలోని సమస్యలను కూడా వారిదృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో ఉన్న సమస్యలను పరిష్కారానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలని వారికి విన్నవించారు. బహుజనుల ఆశాజ్యోతి పేదవారి కోసం ఎల్లప్పుడూ సేవ చేస్తూ ప్రతి ఒక్కరికి నేనున్నా అంటూ భరోసా ఇస్తూ



ప్రజల్లో దూసుకెళ్తున్న మీకు మరెన్నో ఇలాంటి అవకాశాలు రాబోయే రోజుల్లో రావాలని ఆశిస్తున్నామన్నారు.

## పాఠశాల పారిశుద్ధ్య కార్మికులకు ఒకరోజు శిక్షణ

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న స్కావెంజర్లకు బుధవారం లోకేశ్వరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రిసోర్స్ పర్సన్లు మురళీధర్,ప్రవీణ్ కుమార్ లు ఒకరోజు శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి చంద్రకాంత్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధార్ సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను సురక్షితంగా,ఆరోగ్యంగా ఉంచేందుకై ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు,మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం శిక్షణ ఇవ్వడం చాలా అభినందనీయమన్నారు.పాఠశాల పునః ప్రారంభానికి ముందు ఇలాంటి కార్యాక్రమాలు అమలు చేయడం సంతోషదాయకం అన్నారు.పాఠశాల మరుగుదొడ్లు,పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉన్నప్పుడు మాత్రమే మెరుగైన అభ్యసనం సాధ్యపడుతుందన్నారు.ప్రభుత్వం మొదటిసారి పారిశుద్ధ్య కార్మికులకు,మధ్యాహ్న భోజన కార్మికులకు శిక్షణ ఇస్తోందన్నారు.తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కల్పించామన్నారు.



హానికరం కాని క్రిమిసంహారక మందులకు ఉపయోగించు విధానాన్ని ప్రదర్శన చేసి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.ప్రత్యేకంగా టస్కి ఆర్ 1 నుండి టస్కి ఆర్ 9 వరకు వాటిని ఏఏ పనుల నిమిత్తం ఉపయోగిస్తాము తెలియజేయడం జరిగిందనీ,పరిశుభ్రతకు వాడే గుడ్డలకు సంబంధించి రంగుల వారీగా ఏ రంగు వాటితో వేటిని శుభ్రపరచాలి అనే అంశాలను ఆర్పీలు తెలియజేశారన్నారు.ప్రతి పాఠశాలలో కచ్చితంగా పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించినటువంటి రసాయనాలు,తదితర వస్తువుల తప్పకుండా పాఠశాలలో ఉంచాలని దీనికి సంబంధించి ప్రభుత్వం నిధులను విడుదల చేస్తుందని తెలియజేశారు.

### మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన డిసిసి అధ్యక్షుడు

**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్ః** ఇటీవల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వివేక్ వెంకటస్వామిని హైదరాబాదులో కలిసి డిసిసి అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు శుభాకాంక్షలు తెలియజేశారు. అనతరం జిల్లాలోని సంక్షేమ పథకాల అమలుతీరుపై చర్చించారు.డిసిసి వెంబడి నిర్మల్ ఏఎంసీ చైర్మన్ సోమభీమ్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఈటెల శ్రీనివాస్, డైరెక్టర్ నిమ్మసాయన్న, కాల్వ ఆలయచైర్మన్ అంగూర్ మహేందర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ దాసరి శ్రీహరి, మాజీ ఎంపీటీసీలు పడాల శ్రీను,లింగన్న తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి: ఎంఈఒ

**ప్రజాపక్షం/బైంసాః** పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎంఇఒ సుభాష్ అన్నారు. బుధవారం బైంసా కస్తూర్బా పాఠశాల బాలికలో, పారిశుధ్య (స్కావెంజర్) కార్మికులకు ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టాల్సిన పారిశుధ్య చర్యల గురించి స్కావెంజర్ పారిశుధ్య కార్మికులు 80మంది శిక్షణలో పాల్గొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఎంఇఒ మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులవ్యాప్తిని నిరోధించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని పారిశుద్ధ్యకార్మికులకు సూచించారు. మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తరగతి గదులు, టాయిలెట్లు, ఆటస్థలాలు, అసెంబ్లీ ప్రాంతాలు, సిబ్బంది గదులు, నీటి ట్యాంకులు, ఎలా శుభ్ర పరుచు



కోవాలనే అంశంపై ప్రతీ పాఠశాల పారిశుధ్య సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. మండల కేంద్ర పారిశుద్ధ్య పనులపై అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. మండల విద్యాశాఖ అధికారి సుభాష్, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, పారిశుద్ధ్య కార్మికులు శ్రావణ్, మారుతీ, అనిల్, భూమేష్, లక్ష్మణ్, పండరి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సందేహాలపై అవగాహన కార్యక్రమం



**ప్రజాపక్షం/నేరడిగొండ :** జిల్లా పాలనధికారి ఆదేశాల మేరకు నేరడిగొండ మండలంలోని వాంకిడి గ్రామంలో మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల సందేహాలపై ప్రత్యేక్ష పరిశీలనకై మండలంలోని 32 పంచాయతీ సెక్రటరీలతో కలిసి ఎంపీడీవో రాజు వీర్,సందర్శించారు.అనంతరం పంచాయతీ సెక్రటరీలకు వారి వారి పంచాయతీ పరిధిలో ఉన్న సందేహాలను నివృత్తి చేయడానికి హౌసింగ్ ఏఈ గణేష్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.ఈ ప్రత్యక్ష సందర్శన వల్ల ఉన్న సందేహాలు నివృత్తాయి పంచాయతీ పరిధిలోని ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు కార్యదర్శులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టును ఆపాలి




**ప్రజాపక్షం/నేరడిగొండః** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని టివి జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు ఆక్రమ అరెస్టును నిరసనగా బోథ్ ప్రెస్‌క్లబ్ ప్రెసిడెంట్ సూది నరేష్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వాలు మీడియా జర్నలిస్టుల ఆక్రమ అరెస్టులను వెంటనే నిలుపుదల చేసి పత్రికా స్వేచ్ఛను కాపాడాలని రాజకీయ కక్షాలను జర్నలిస్టుల మీద రుద్దడం ఎంతవరకు సమంజసమో ఇలాంటి అక్రమ అరెస్టులు చేయడం ప్రతిక స్వేచ్ఛపై దాడిగా పరిగణిస్తూ ఇలాంటివి పునరవృత్తమైతే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆయా మండలల జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పాఠశాలల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి: ఎంఇఒ



**ప్రజాపక్షం/కడెంః** ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రత పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ చూపించాల్సిన అవసరం ఉందని కడెం మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) షేక్ హుస్సేన్ పేర్కొన్నారు.బుధవారం కడెం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలంలోని అన్ని పఠశాలలకు చెందిన స్కావెంజర్లకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్యం పట్ల డిజిటల్ పద్ధతిలో వివరణ ఇచ్చి అవగాహన కల్పించారు.ప్రతి పాఠశాలలో తరగతి గదులు,మంచినీటి ట్యాంకులు,పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాని సూచించారు.విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు పరిశుభ్రత ఎంతో కీలకమని ఆయన అన్నారు.ఈ శిక్షణలో రిసోర్స్ పర్సన్ బొమ్మిడి మహేశ్వర్,పలువురు ఉపాధ్యాయులు,మండల స్కావెంజర్లు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్‌స్టేషన్‌ల మంజూరు: ఎమ్మెల్యే పవార్ రామరావ్

**ప్రజాపక్షం/బైంసాః** రైతాంగానికి,ప్రజానీకానికి విద్యుత్ సమస్య తలెత్తకుండా ఉండాలన్న ఉదేశ్యంతో నియోజకవర్గంలోని కోలూర్, మహాగాంపల్సిలో విద్యుత్ సబ్ స్టేషన్‌ల నిర్మాణానికి 7 కోట్ల 50లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు.

## బడిబాట కార్యక్రమం

ప్రజాపక్షం–ఎర్గట్ల/(భీమ్‌గల్): అంగన్‌వాడిలను బలోపేతం చేసే దిశగా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఐసిడిఎస్ భీమ్‌గల్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో 'అమ్మమాట — అంగన్‌వాడీబాట' కార్యక్రమంలో భాగంగా మండలంలోని తొర్తిగ్రామంలో అంగన్‌వాడీ టీచర్లు ప్రేమలత, లక్ష్మీ, శైలజ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బడియిడు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించాలని పిల్లల తల్లి దండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమం ఈనెల 17 వరకు కొనసాగుతందని వారు తెలిపారు.

## ప్రభుత్వ వసతి గృహాలలో శానిటైజేషన్

ప్రజాపక్షం/భీమ్‌గల్:త్వరలో ప్రాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వ వసతి గృహాల్లో దోమల నివారణ చర్యల్లో భాగంగా బుధవారం ప్రభుత్వ వైద్యుడు అజయ్ పవార్ ఆధ్వర్యంలో ఎస్సి బాలికలు, కెజిబివి, మైనార్టీ, ఎస్సి పురుషుల వసతి గృహాల్లో ఎఎంసి మందును పిచికారి చేశారు. ఈ సందర్భంగా అజయ్ పవార్ మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్‌యూనిట్ అధికారి రాజేందర్, సిబ్బంది, జహేదా, వలిహుద్దీన్, మారుతి, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు భవిష్యత్ తరాల కోసం కెసిఆర్ దూరదృష్టి

ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి: కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం భవిష్యత్ తరాల కోసం కెసిఆర్ దూరదృష్టి అని బిఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. కెసిఆర్‌పై విచారణలో భాగంగా ఆయనకు మద్దతుగా హైదరాబాద్‌లోని బిఆర్‌కె భవన్ వద్ద నిరసన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రైతుల భవిష్యత్తు కోసం కెసిఆర్ తీసుకున్న దూరదృష్టి నిర్ణయానికి మద్దతుగా తన స్థానం స్పష్టంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు భవిష్యత్ తరాల కోసం కెసిఆర్ దూరదృష్టి అని, కాళేశ్వరం ఓ సక్సెస్‌ఫుల్ ప్రాజెక్టు అని వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా రాజేందర్ సింగ్ కితాబు ఇచ్చారన్నారు. అలాగే కాళేశ్వరాన్ని ఇంజనీరింగ్ మార్వెల్‌గా పొడుగుతూ డిస్కవరీ చానెల్, డాక్యుమెంటరీనే ప్రసారం చేసిందని కాళేశ్వరం భారత్‌లోనే అతి పెద్ద సాగునీటి ప్రాజెక్టు అంటూ అమెరికా పత్రిక వాషింగ్టన్ పోస్ట్ కొనియాడారన్నారు. ఇలా ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది ఇంజనీరింగ్ నిపుణులు, మేధావులు, ఆర్థికవేత్తలు పత్రికలు మన కాళేశ్వరాన్ని ప్రశ్నించాయన్నారు. దీనిపై అక్రమాలు ఉన్నాయని కెసిఆర్‌ను విచారించడం అంటే సీత అగ్ని ప్రవేశంతో సమానమే అన్నారు. కాంగ్రెస్ దుష్ట పాలనకు అంతరం ఆరంభం అయ్యిందని, కెసిఆర్‌ను అవమానించడం అంటే యావత్ తెలంగాణ సమాజాన్ని తప్పు పట్టడమేనని దీనికి కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని తెలిపారు.

## రాష్ట్రప్రధాన కార్యదర్శి రాంభూపాల్‌కు సేవాదళ్ సన్మానం



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాంభూపాల్‌ను నియమించడం సంతోషకరమని సేవాదళ్ జిల్లాఅధ్యక్షులు వైశాక్షి సంతోష్ అన్నారు. బుధవారం కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చిన్నబ్బు రాంభూపాల్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా శాలువ, బుకె అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సేవాదళ్ జిల్లా అధ్యక్షులు వైశాక్షి సంతోష్ మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గానికి చెందిన మున్నూరుకాపు ముద్దుబిడ్డకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం గొప్ప విషయమన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలు గుర్తించి రాష్ట్రస్థాయి పదవి ఇవ్వడమనేది పార్టీ కోసం పని చేసిన వారికి గౌరవం దక్కుతుందనడానికి ఉదాహరణగా చెప్పవచ్చన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి సంపత్‌రెడ్డి, జైంట్ సెక్రటరీ శీలమంతుల రాజు, దిలీప్, అప్సర్, కొత్తపేట మండల ప్రెసిడెంట్ మధు, సతీష్ పాల్గొన్నారు.

## హత్య కేసులో రిటైర్డ్ ఎస్సై కొడుకు నిందితుడు ?

### పోలీసులకు ఫిర్యాదు చేస్తాడనే భయంతో హత్య చేసిన వైనం



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : నగర శివారులోని పాంగ్రా వాగు వద్ద సోమవారం రాత్రి జరిగిన హత్య కేసులో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. పదవి విరమణ పొందిన ఎస్సై కుమారుడు ఈ హత్యకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైనట్లు తెలిసింది. పాంగ్రా శివారులో వ్యక్తి హత్యను సవాల్‌గా స్వీకరించిన పోలీసులు సీరియస్‌గా దర్యాప్తు చేపట్టారు. హత్య జరిగిన కొన్ని గంటల్లోనే నిందితున్ని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. తమదైన శైలిలో విచారణ చేపట్టగా హత్యకు దారి తీసిన విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిసింది. నగరంలోని ఆర్యనగర్‌కు చెందిన వసంతరావు రిటైర్డ్ ఎస్సై కొడుకు ఇద్దరు కలిసి సోమవారం రాత్రి పాంగ్రా కల్లు బట్టిలో కల్లు సేవించినట్లు తెలిసింది. తాగిన మైకంలో ఇరువురి మధ్య ఘర్షణ చోటు చేసుకోగా వసంతరావుపై రిటైర్డ్ ఎస్సై కొడుకు దాడి చేశాడు. దాడితో అక్కడి నుండి వెళ్లిపోతున్న వసంతరావు తనపై పోలీసులకు ఫిర్యాదు చేస్తాడనే భయంతో వసంతరావును వెంబడించాడు. అక్కడే ఉన్న బండరాయితో తలపై ముఖంపై మోది అక్కడి నుండి పారిపోయాడు. తీవ్ర గాయాలైన వసంతరావు అక్కడికక్కడే తీవ్ర రక్తస్రావమై చనిపోయాడు.

## కార్మికుల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కిషన్

ప్రజాపక్షం/మోర్తాడ్:గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జి. కిషన్ అన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట మోర్తాడ్, మాక్లూర్ మండలాల గ్రామ పంచాయతీ కార్మికులతో ధర్నా నిర్వహించారు. అనంతరం కిషన్ మాట్లాడుతూ.. 2016లో సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఆ తీర్పును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. తమ ఆరోగ్యాలను పణంగా పెట్టి పల్లెలను శుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతుంటే వారికి నాలుగు నెలల వేతనాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. వారికి శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వకుండా వారిని శ్రమ దోపిడి దోచుకుంటున్నారని విమర్శించారు. వేతనాలు చెల్లించకపోవడంతో నెలల తరబడి పెండింగ్‌లోఉండటంతో వారి కుటుంబ పోషణ భారమై కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. కార్మికుల వేతనాలు చెల్లించడంతో పాటు వారి డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా నాయకురాలు ఎం.సత్తమ్మ, మండల నాయకులు దశరథ్, లక్ష్మణ్, మజీద్, నరసయ్య, నాగమణి, ముత్తెక్క, రాజు, సువర్ణ, గజానంద్, కార్మికులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను విస్మరిస్తున్న మోదీ ప్రభుత్వం



ప్రజాపక్షం/తొర్రూరు : రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానంటూ ఎన్నికల్లో వాగ్దానాలు చేసిన దేశ ప్రధాని మోడీ ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నారని అఖిల భారత ఐక్య రైతు సంఘం తొర్రూరు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఊడుగుల రాములు, జక్కుల యాకయ్యలు అన్నారు. సంఘం రాష్ట్ర కమిటీ ఈ నెల 9 నుండి 16 వరకు మండల, డివిజన్, జిల్లా కేంద్రాల్లో ఆందోళనలో భాగంగా బుధవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రధాని మోడీ ఇటీవల ప్రకటించిన మద్దతు ధర రైతులను మభ్యపరిచే విధంగా ఉందన్నారు. రైతుకు అయ్యే పెట్టుబడి ఖర్చులు కలుపుకొని మద్దతు ధర ప్రకటన చేస్తానని, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం తీసుకొస్తామని ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. బహుళ జాతి విత్తన కంపెనీలు కార్పొరేట్ ఎరువుల కంపెనీలు ఇష్టానుసారంగా ధరలు నిర్ణయించి రైతాంగాన్ని దోచుకుంటుంటే రైతు పక్షపాతిని అని చెబుతున్న మోడీ ప్రభుత్వం ఆ దిశగా పట్టించుకోవడం లేదన్నారు. రైతులకు రుణ విముక్తి చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతాంగానికి పంట రుణాల మాఫీని పూర్తిగా అమలు చేయలేదని, రైతు భరోసా కొంతమందికే వేసి చేతులు దులుపుకున్నారని అన్నారు. వాణిజ్య పంటలకు ఎకరానికి రూ.35000 ఆహార పంటలకు ఎకరానికి రూ.25000రుణాలు ఇవ్వాలని కోరారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీఓ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు కె.రాజేశ్వర్‌రెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షులు గజ్జి యాకయ్య, దొడ్డ కేశవులు, సిగ్గం పెద్ద యాకయ్య, కావటి రమేష్, దూదిమెట్ల లింగయ్య, ఐలయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## మండల కిసాన్‌మోర్చా అధ్యక్షులుగా సాయికుమార్



ప్రజాపక్షం / నందిపేట్ : నందిపేట్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులుగా కంఠం గ్రామానికి చెందిన సూది సాయికుమార్‌ను బిజెపి అధిష్ఠానం నియమించింది. అలాగే నందిపేట్‌కి చెందిన గద్దె రవీందర్‌ను మండల బిజెపి ఉపాధ్యక్షులుగా నియమించింది. బిజెపి అధిష్ఠానానికి నాయకులకు అభినందనలు తెలిపారు.

## అదుపు తప్పిన కారు

ప్రజాపక్షం/మాక్లూర్: మండలంలోని చిక్లీ గ్రామ శివారులోని రోడ్డు మూలమలుపు ప్రమాదాలకు నిలయంగా మారింది. ఈ మూల మలుపు వద్ద ప్రాణాలను కూడా కోల్పోయారు. ఈ మూల మలుపు వద్ద ఎన్నో వాహనాలు రోడ్డుపై నుండి కిందపడి ఎంతో మందికి గాయాలైన సంఘటనలు ఉన్నాయి. వల్లభాపూర్, చిక్లీ గ్రామాలకు చెందిన వారు ఈ మూలమలుపు వద్ద ప్రమద భరితంగా మారిందన్నారు. రోడ్డు మలుపు వద్ద సోమవారం లారీ బోల్తా పడటంతో ఎటువంటి ప్రమాదాలు జరగలేదు. బుధవారం అర్ధరాత్రి షిఫ్ట్‌కారుడ రోడ్డుపై నుండి పొలంలోకి ఫల్టీ కొట్టడంతో ఎటువంటి ప్రాణాపాయం జరగలేదని స్థానికులు తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుకుంటున్నారు.

## అంగన్‌వాడిల బలోపేతానికి చర్యలు

### ఎంపిడివో సంతోష్

ప్రజాపక్షం/భీమ్‌గల్ : ప్రభుత్వం అంగన్‌వాడిలను బలోపేతం చేయాలన్న ఉద్దేశ్యంతో అమ్మమాటఅంగన్‌వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఎంపిడివో సంతోష్ అన్నారు.బుధవారం నాడు మండలంలోని బెజ్జోరాలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్‌వాడి సేవలనుసపోషక ఆహారం,నైపుణ్యంతో కూడిన విద్యను పిల్లలకు అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపివో స్వర్ణలత,సిబ్బంది శారధ తదతరులు పాల్గొన్నారు.

## వర్షానికి బోల్తా పడిన కారు

### సురక్షితంగా బయటపడ్డ ఉద్యోగి



ప్రజాపక్షం/ఎడపల్లి: నిన్న అర్ధరాత్రి కురిసిన వర్షాలకు ఎడపల్లి మండల కేంద్రం శివారులో ఓ కారు బోల్తా పడింది. అయితే కారులో ప్రయాణిస్తున్న ఎంపీడీఓ కార్యాలయం ఉద్యోగికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనలో కారు డివైడర్‌ను ఢీకొని బోల్తా పడినట్లు తెలుస్తుంది. వివరాల్లోకి వెళ్లితే.. నిజామాబాద్ జిల్లా బోధన్ వైపు వెళ్తున్న ఎంపీడీవో కార్యాలయ ఉద్యోగి ప్రయాణిస్తున్న కారు ఎడపల్లి మండల కేంద్రం శివారుకు చేరుకోగానే భారీ వర్షం కారణంగా అదుపు తప్పింది. దీంతో కారు డివైడర్ పైకి ఎక్కి బోల్తా పడింది. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ కారులోఉన్న ఉద్యోగికి ఎలాంటి గాయాలు కాకుండా సురక్షితంగా బయటపడ్డారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. వర్షం కారణంగా రోడ్డుపై సరైన పట్టు లభించకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనతో ప్రయాణికులు మరింత జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.



## అమ్మవార్లకు బోనం సమర్పించిన గ్రామస్థులు

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలంలోని మంగ్లూరు గ్రామంలోని మహిళలు బుధవారం గ్రామదేవతలకు బోనాలు సమర్పించారు. ఊరిపెద్దలు, ప్రజలందరూ కలిసి గ్రామదేవతల పండగను పెద్ద ఎత్తున నిర్వహించగా మహిళలు ప్రత్యేకంగా నైవేద్యాలను తయారు చేసి అమ్మవార్లకు ఓడిబియ్యం పోసి బోనాలు సమర్పించారు. అదేవిధంగా అమ్మవార్ల ఆలయాల చుట్టూ ఎడ్లబండ్ల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది. గ్రామాన్ని చల్లంగ చూడుమం టూ, పాడిపంటలు చల్లగుండాలని వారు అమ్మావార్లను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



## కరెంట్ షాక్‌తో బాలుడి మృతి

**ప్రజాపక్షం / బాన్సువాడ :** బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట గ్రామంలోని గంగపుత్ర కాలనీకి చెందిన దుబాయ్ సాయిలు కుమారుడు గోవర్ధన్ సాయిలు వయసు 12 సంవత్సరాలు మంగళవారం రాత్రి ఇంటి ఆవరణలో విద్యుత్ షాక్‌కు గురై బాలుడు మృతి చెందడంతో మృతుడి బంధువుల రోదనలు మిన్నంటాయి. ఒకే ఒక్క కుమారుడు విద్యుత్ షాక్ కు గురికావడంతో కాలనీవాసులు శోక సంద్రంలో మునిగిపోయారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చెట్ల కొమ్మల తొలగింపు



**ప్రజాపక్షం/ఎడపల్లిః** నిజామాబాద్‌బోధన్ ప్రధాన రహదారిలో ప్రమాదాల నివారణకు ఎడపల్లి పోలీసులు చర్యలు చేపట్టారు. రహదారి పక్కన ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించారు. ఇటీవల రెండు రోజులుగా ఎడపల్లి మండలంలో వీచిన బలమైన గాలుల నేపథ్యంలో రోడ్డు పక్కన ఉన్న చెట్లు, వాటి కొమ్మలు ప్రమాదకరంగా మారాయి. సాధారణంగా రోడ్లు భవనాల శాఖ అధికారులు రహదారి పర్యవేక్షణ చేసి, ప్రయాణికులకు అటంకం కలిగించే చెట్ల కొమ్మలను తొలగించాల్సి ఉంటుంది. అయితే ఆ శాఖ అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో పాటు, క్షేత్ర స్థాయిలో పనిచేసే గ్యాంగ్‌మెన్ అందుబాటులో లేకపోవడంతో ప్రయాణీకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా మూలమలుపుల వద్ద రోడ్డుపైకి చొచ్చుకొని వచ్చిన కొమ్మల కారణంగా ఎదురుగా వచ్చే వాహనాలు తెలియక ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణీకులు ఆవేధన చెందుతున్నారు. ఈ పరిస్థితిని గమనించిన ఎడపల్లి ఎస్ఐ వంశీ కృష్ణారెడ్డి బుధవారం సాటాపూర్ గేట్ నుంచి జమ్లం గేట్ వరకు రహదారికి ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించేందుకు స్వయంగా చర్యలు తీసుకున్నారు. ఎదురుగా వచ్చే వాహనాదారులకు, ప్రయాణీకులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఆయన ప్రత్యేక శ్రద్ధ వహించారు. రోడ్లు భవనాల శాఖ అధికారుల పనితీరుపై ఎడపల్లి మండల ప్రజలు, వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రహధారిలో ప్రమాదకరంగా పెరిగిన వృక్షాలను తొలగించాల్సిన బాధ్యత ఆ శాఖ అధికారులదేనని స్పష్టం చేస్తున్నారు. పోలీసులే స్వయంగా ఈ పనులు చేపట్టడం రోడ్లు భవనాల శాఖ పర్యవేక్షణ ఎంత కరువైందో తెలియచేస్తుందని మండల వాసులు అభిప్రాయపడుతున్నారు. ఏదేమైన రోడ్డు ప్రమాదాల నివారణకు ఎస్సై వంశీ కృష్ణారెడ్డి తీసుకున్న తక్షణ చర్యలను ఎడపల్లి మండల ప్రజలు అభినందిస్తున్నారు.

## పురుగుల మందుల వాడాకాన్ని తగ్గించుకోవాలి

**ప్రజాపక్షం/ఎడపల్లి:** పురుగుల మందుల వాడకాన్ని తగ్గించుకోవాలని ప్రాంతీయ చెరుకు, వరి పరిశోధన స్థానం రుద్రూర్ శాస్త్రవేత్తలు ఆకుల దినేష్, శ్రీలతలు సూచించారు. బుధవారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం బ్రహ్మణపల్లి గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు దినేష్, శ్రీలతలు మాట్లాడుతూ.. రైతులు పంటను చీడపీడల నుంచి రక్షించుకోవడానికి కేవలం రసాయన మందులను విక్షఛణారహితంగా పిచికారి చేయవద్దన్నారు. సమగ్ర సస్య రక్షణ చర్యలను పాటించాలని సూచించారు. వ్యవసాయ పరికాలను విరివిగా ఉపయోగించాలని చెప్పారు. పంటలకు అవసరమైన మేరకు మాత్రమే సాగునీరు అందించాలని, మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని రైతులు వివరించారు. అనంతరం ఎవో సిద్ది రామేశ్వర్ మాట్లాడుతూ.. జనుము, జీలుగు వంటి పంటలను వరి పంటకు ముందు సాగు చేయాలని సూచించారు. మందులను కొన్న తరువాత వాటికి సంబంధించిన బిల్లులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపర్చుకోవాలని తెలిపారు.అదేవిధంగా ఫార్మర్ రిజిస్ట్రీలో భాగంగా రైతులు తప్పనిసరిగా వారి పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎఈఓ జ్యోతి, రైతులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట



**ప్రజాపక్షం/ఎడపల్లిః** ఎడపల్లి మండలంలో అమ్మమాట అంగన్‌వాడీ బాట కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతోందని, ఐసీడీఎస్ బోధన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేది నుంచి 17వ తేది వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని ఎడపల్లి సెక్టార్ ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు విజయరాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బడి ఈడుకు చేరుకున్న పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించడంపై దృష్టి సారించారు. ఎడపల్లిలోని తులసి అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం కొత్తగా పలువురు చిన్నారులను నమోదు చేసుకున్నారు. ముఖ్యంగా రెండున్నర నుంచి మూడు సంవత్సరాల వయస్సున్న పిల్లలను గుర్తించి అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్చుకోవాలని విజయరాణి సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న పిల్లలను సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అంగన్‌వాడీ ఉపాధ్యాయులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు తులసి, ఆశా వర్కర్లు, బాల బాలికల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సిద్ధాపూర్‌లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండలంలోని సిద్ధాపూర్ గ్రామంలో బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రాంతీయ చెరుకు, వరి పరిశోధన కేంద్రం రుద్రూర్ శాస్త్రవేత్తల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు ముంగిట శాస్త్రవేత్తలు అవగాహన కార్యక్రమం జరిగింది. సాయి చరణ్ యూరియా వినియోగం తగ్గించి వేప సంబంద మందులు పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఏడిఏ విజయలక్ష్మి సిఫారసు మేరకు రసాయనిక ఎరువులు వాడాలని, సేంద్రియ ఎరువుల వాడకం పెంచాలని సూచించారు. ప్రశాంతి మాట్లాడుతూ అధిక ఎరువుల వినియోగం వల్ల దుష్ప్రభావాలు, ఆరోగ్య సమస్యలు వస్తాయని చెప్పారు. మండల వ్యవసాయాధికారులు జ్యోత్స్నభవాని, పశు వైద్యాధికారి నితీష్ వర్మ పశు పోషణ గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు. సంధ్య, విజయ్, గంగాధర్, అబ్దుల్ సహకార సంఘ ఛైర్మన్ కార్తీక్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



## యువత దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలి...

### నిజామాబాద్ ఎసిపి రాజా వెంకటరెడ్డి

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** యువత దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులుగా తమ బిడ్డలు ఎలాంటి సోషల్ మీడియాలో ఉంటున్నారన్నది గమనించాల్సిన విధి తల్లిదండ్రులకు ఉంటుందని నిజామాబాద్ ఏసిపి రాజా వెంకట రెడ్డి అన్నారు. బుధవారం ఏసిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు కేసులలో యువత గాంజా, వాహనాలు దొంగిలింపు వివరాలు వెల్లడించారు. పక్కా సమాచారం మేరకు జూన్ 11న బుదవారం ఉదయం నిజామాబాద్ వన్ టౌన్ పరిధిలోని ఫ్రూట్ మార్కెట్ వద్దకి షేక్ ఫరూక్ అనే వ్యక్తి గాంజా అమ్ముతున్నారన్న సమాచారం మేరకు వన్ టౌన్ పోలీసు మఫ్టీ కానిస్టేబుల్ షేక్ ఇర్ఫాన్ పట్టుకో పోగా షేక్ ఇర్ఫాన్ ఆ కానిస్టేబుల్‌పై కత్తితో దాడియత్నం చేసి తప్పించుకొనే ప్రయత్నం చేశాడు. ఈ వ్యక్తి బర్సాత్ అమీర్ అనే రౌడీ షీటర్‌తో కలిసి కాలు దాదా, జిసిన్, ముత్తసి, జునైట్, సర్ఫరాజ్, లాలా, యాసర్, సల్మాన్, సుల్తాన్ మరి కొంతమందితో కలిసి ఈనెల 7వ తేదీ రాత్రి ఒంటిగంట పది నిమిషాల సమయంలో బోదన్ రోడ్డులోని సవేరా హోటల్ యజమాని కత్తి చూపించి అతని వద్దనుండి 400 రూపాయలు లాక్కున్నట్టు తెలిసింది. అంతేకాకుండా వీరు పాత నేరస్తులుగా నమోదై ఉన్నారు. అంతేకాకుండా గాంజా, మాదక ద్రవ్యాలను కలిగి ఉండడం, వీరిచ్చిన సమాచారం మేరకు వీరి ఇంటిపై సోదాచేయగా గాంజా, డాకు, కత్తి వంటి మారణాయుధాలు కలిగి ఉన్నట్టుగా తెలిసింది. ఇట్టి వ్యక్తిని అరెస్టు చేయడమే కాకుండా వీరిపై ఆర్గనైజ్ట్ క్రైమ్ నమోదు చేయడం జరిగింది. ముఖ్యంగా యువత, తల్లిదండ్రులకు తెలియజేసేదేమంటే యువత నేడు నెగటివ్ దృక్పథానికి అలవాటుడ పడుతున్నారన్నారు. కావున సమాజంలో ఎవరైనా యువత తప్పుడు మార్గాల్లో వెళ్లినా, మారణాయుధాలు కలిగి ఉన్నా అటువంటి వ్యక్తుల వివరాలు సమీప పోలీసులకు తెలియజేయాలని తెలిపారు.

## అంగన్‌వాడీ, ఎంఇఒ కార్యాలయాలు బురదమయం

**ప్రజాపక్షం/ఎడపల్లి:**నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కార్యాలయం వద్ద గల అంగన్‌వాడీ కేంద్రం, ఎంఈఓ కార్యాలయం ప్రాంగణం ఇటీవల కురిసిన వర్షాలకు బురదమయంగా మారి, అంగన్‌వాడీ లబ్ధిదారులను, చిన్నారులను వారి తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుంది. ప్రాంగణమంతా బురద, నీటి గుంతలతో నిండిపోవడంతో అంగన్‌వాడీ లబ్ధిదారులు, చిన్నారులు రాకపోకలు సాగించడానికి తీవ్ర అవస్థలు పడుతున్నారు. అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే చిన్న పిల్లలు, గర్భిణులు, పాలిచ్చే తల్లులు ఈ బురద కారణంగా తరచూ జారిపడి గాయాలపాలవుతున్నట్లు సమాచారం. చిన్నారులు ఆడుకోవడానికి కూడా స్థలం లేకపోవడంతో వారి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంఈఓ కార్యాలయానికి ఏదైనా పని మీద వచ్చే ప్రజలు కూడా ఈ బురద వల్ల అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైనందున ఈ సమస్య మరింత జటిలమయ్యే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు. బురద కారణంగా దోమలు పెరిగి విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని, అంగన్‌వాడీ చిన్నారుల తల్లిదండ్రులు, లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, అంగన్‌వాడి, ఎంఈఓ కార్యాలయ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా మార్చడానికి చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు, తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు. స్థానిక అధికారులు ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన బురదను తొలగించి, ప్రాంగణాన్ని పరిశుభ్రంగా మార్చాలని డిమాండ్ చేస్తున్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి భూముల కౌలు వేలం వాయిదా

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ శివారులోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయానికి చెందిన ఠానాకలాన్ గ్రామ పరిధిలోని ఏడు ఎకరాల ఐదు గుంటల వ్యవసాయ భూమికి నిర్వహించిన కౌలు వేలం పాట పాక్షికంగా ముగిసింది. మూడు వేర్వేరు ప్రాంతాలలో ఉన్న భూమికి వేలం నిర్వహించగా, ఒక ప్రాంతంలోని భూమికి మాత్రమే కౌలుదారుడు దక్కాడు. సర్వే నంబర్లు 1104, 1105, 1107లలో గల ఒక ఎకరం 15గుంటల భూమిని ఠానాకలాన్ గ్రామానికి చెందిన ఏనుగు లక్ష్మణ్ అనే రైతు రూ. 59,500లకు కౌలుకు తీసుకున్నారు. అయితే మిగిలిన రెండు ప్రాంతాల్లోని భూమికి సరైన పాట రాకపోవడంతో ఆ భూముల వేలం పాటను వాయిదా వేసి మళ్లీ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ వేలం పాట కార్యక్రమంలో నిజామాబాద్ సహాయ కమీషనర్ కార్యాలయ జూనియర్ సహాయకులు సుమన్ సమాక్షంలో జరిగింది. ఈ వేలంలో ఠానాకలాన్ గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.